తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి


శనివారం

07 మార్చి 2026

పేజీలు : 8

Follow :

## మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య



**మాద్గులపల్లి, మార్చి 06 ( జనంసాక్షి):** మద్యపానం ఒక నిండు ప్రాణాన్ని బలితీసు కోవడమే కాకుండా, ఒక కుటుంబాన్ని రోడ్డున పడేసింది. మద్యానికి బానిసై, భార్యతో గొడవపడి మనస్తాపంతో ఓ వ్యక్తి ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మాద్గులపల్లి మండలం కుక్కడం గ్రామంలో చోటుచేసుకుంది.

**పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం**

గ్రామానికి చెందిన ఆవుల మల్లేష్ (41), తండ్రి జానయ్య, గత కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఎలాంటి పని చేయకుండా రోజూ తాగి వచ్చి భార్య శైలజతో చీటికిమాటికి గొడవపడేవాడు. ఈ క్రమంలోనే నిన్నటి రోజున భార్యను తీవ్రంగా కొట్టడంతో, ఆమె మనస్తాపానికి గురై తన తల్లిగారి ఊరైన యల్లమ్మగూడెం వెళ్ళిపోయింది. ఒంటరిగా ఉన్న సమయంలోఇంట్లో ఎవరూ లేని అదను చూసుకున్న మల్లేష్, రాత్రి సమయంలో తన గదిలోని ఫ్యాన్ కొక్కేనికి చీరతో ఉరివేసుకుని ప్రాణాలు విడిచాడు. ఈ రోజు ఉదయం మృతుడి తమ్ముడు ఆవుల వెంకన్న గమనించడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది.

మృతుడి భార్య శైలజ ఇచ్చిన ఫిర్యాదు మేరకు మాద్గులపల్లి ఎస్ఐ కృష్ణయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాన్ని అంతిమ సంస్కారాల కోసం బంధువులకు అప్పగించారు. మృతునికి భార్యతో పాటు ఇంటర్ చదువుతున్న ఒక కుమార్తె ఉంది. ఇంటి పెద్దదిక్కును కోల్పోవడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరవుతోంది

### వ్యవసాయ శాఖ అధికారి చెప్పేది ఒక్కటి..

## ఫర్టిలైజర్ నిర్వాహకులు చేసేది ఒకటి..!

○ సొంత లాభార్జన కోసం యూరియా బుకింగ్ సమయంలో మార్పులు.. చేర్పులు చేస్తున్న ఫర్టిలైజర్ నిర్వాహకులు ○ తనిఖీలు చేపట్టని వ్యవసాయ శాఖ అధికారులు ○ యూరియా బుకింగ్ సమయాన్ని మార్క్ ఫెడ్ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులకు ఐడి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న రైతులు

**పి.ఏ.పల్లి,మార్చి 06(జనంసాక్షి)** ఉమ్మడి మండలం వ్యాప్తంగా వరి పంట కు సకాలంలో యూరియా దొరకక రైతులు నానా ఇబ్బందులు పడుతుంటే,ఫర్టిలైజర్ నిర్వాహకులు మాత్రం దానిని ఆసరాగా చేసుకొని రైతులను యూరియా కొరకు తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ప్రాథమిక వ్యవసాయ శాఖ సహకార పరపతి సంఘం లో 9.45 నిమిషాలకు 444 బస్తాలు,10 గంటలకు 444 బస్తాలు మరియు ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం,ఘనపురం ఎక్స్ రోడ్డు వద్ద 11:30 గంటల సమయంలో యూరియా బుకింగ్ చేసుకోవాలని వాట్సప్ మాధ్యమాల యందు రైతులకు తెలియజేశారు.కానీ గణపురం ఎక్స్ రోడ్ ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం యందు 11:30 గంటల సమయం కాకుండా సదరు డీలర్ 11:25 నిమిషాలకే బుకింగ్ సమయం పెట్టి వారికి తెలిసిన బంధువుల పట్టాదార్ పాస్ పుస్తకాలు తీసుకొని ఐదు నిమిషాల ముందే ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ యందు యూరియాను బుక్ చేసుకుని,అట్టి యూరియాను బ్లాక్ లో సుమారుగా 350 నుండి 400 వరకు అమ్ముతున్నాడని ఉమ్మడి మండలం వ్యాప్తంగా రైతులు ఆరోపిస్తున్నారు.సదర్ డీలర్ పై వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని సదరు ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం ను సీజ్ చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.






## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అమలు ఎంపీడీవో సునీత

**నూతనకల్ మార్చి 6( జనం సాక్షి)** ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలలో భాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు క్లీన్ చేయడం, ఫైల్స్ సరి చేయటం జరిగింది శుక్రవారం మండల కేంద్రంలోని సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారి వెంట రోడ్డుకు ఇరువైపులా ఉన్న పిచ్చి చెట్లను ఉపాధి హామీ కూలీలతో తొలగించి శుభ్రం చేయించడం జరిగిందని ఎంపీడీవో సునీత అన్నారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ స్వరూప, ఫీల్డ్ అసిస్టెంట్ గుండాల లింగయ్య యాదవ్, ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు

## మత సామరస్యానికి నిదర్శనంగా ఘనంగా ఇఫ్తార్ విందు

**హుజూర్‌నగర్, (జనంసాక్షి):** పట్టణంలోని ఉస్మానియా మసీదులో ముస్లిం యువకులు ఘనంగా ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి నూతనంగా ఎన్నుకోబడిన మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ మాసం పవిత్రత, ఉపవాస దీక్షల ద్వారా మనుషుల్లో సహనం, సేవాభావం, సోదరభావం పెరుగుతాయని అన్నారు. ముస్లిం సోదరులు పాటిస్తున్న ఉపవాసాలు సమాజానికి ఐక్యత, శాంతి, పరస్పర గౌరవం అనే సందేశాన్ని ఇస్తాయని పేర్కొన్నారు. అన్ని మతాల ప్రజలు కలిసిమెలిసి జీవించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. సమాజంలో మత సామరస్యాన్ని పెంపొందించేందుకు దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరుమల్లికార్జున్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గెల్లి రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ సుంకరి శివరాం యాదవ్, మూడో వార్డు కౌన్సిలర్ సులువ చంద్రశేఖర్, 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ, 6వ వార్డు కౌన్సిలర్ శీలం శీను, ప్రజాప్రతినిధులు సయ్యద్ రఫీ, బాజీ ఉల్లా, షేక్ జానీ పాషా, మ్యారేజ్ బ్యూరో మజీద్, మొహమ్మద్ యాసిన్, అలీ రజాలి, బాబా షఫీ, అజార్, సోహెల్, గౌస్, సలీం, ముఖిద్, ఇమ్రాన్, సమీర్, సైఫ్, అయ్యుబ్, నాగుల్ మీరా, నసీర్, రషీద్ తదితరులు పాల్గొన్నారు.



### ఉమ్మడి చింతలపాలెం,మేళ్లచెరువు మండల

## కబడ్డీ పోటీలు

**చింతలపాలెం(జనంసాక్షి)** శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ జాతర మహోత్సవం సందర్భంగా ఉమ్మడి చింతలపాలెం, మేళ్లచెరువు మండల కబడ్డీ పోటీలు ప్రారంభించడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమంలో సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య, ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,ఉత్సవ కమిటీ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి,కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దొంగల నాగవేను ,చిలకల నాగార్జున్ రెడ్డి,కలగొట్ల చిన్న వెంకటరెడ్డి,ఎర్రబాటి సీతారామయ్య,కొండా శ్రీనివాస్ రెడ్డి,మదిర శంకర్ రెడ్డి,చెన్నకేశి గోపి,దొంగల వీరబాబు మరియు గ్రామ యువకులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## తక్షణమే జి.ఓ.ని వెనక్కి తీసుకోవాలి:యం.డి. రంజాన్ బేగ్

### అధ్యక్షులు తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరమ్



**దేవరకొండ, మార్చి 06(జనంసాక్షి)** ప్రయివేట్ పాఠశాలల ఉపాధ్యాయులకి సిబ్బందికి వృత్తి పన్నులు వసూల్ చేయాలని తెలంగాణ పాఠశాలల విద్యాశాఖ ఆదేశించడం విడ్డూరంగా ఉందని, బేషరతుగా ఈ ఆదేశాలను ఉప సంహరించుకోవాలని లేకుంటే ప్రయివేట్ టీచర్లు ఏకమై పన్ను వ్యతిరేక మరియు ప్రభుత్వ పనితీరును తీవ్రంగా ప్రతిఘటిస్తామని శుక్రవారం తెలంగాణ ప్రయివేట్ టీచర్స్ ఫోరం దేవర కొండ నియోజక వర్గ అధ్యక్షులు యం.డి. రంజాన్ బేగ్ పేర్కొన్నారు. ప్రయివేట్ ఉపాధ్యాయులని కానీ సిబ్బందిని కానీ ఎప్పుడూ పట్టించుకోని ప్రభుత్వం..వారి కి పి. ఎఫ్.. విషయంలో,హెల్త్ కార్డు విషయంలో,పని వేళలలో గాని ఎప్పుడూ పట్టించుకోలేదు.భయ్యానక కోవిడ్ కాలంలో తీవ్రం గా ఉద్యమిస్తే నే రెండు నెలలు రేషన్ బియ్యం ఒక నెల 2000 లు ఇచ్చి చేతులు దులుపు కున్నారనీ గుర్తు చేశారు.ఆ రెండు సంవత్సరాలు ప్రయివేట్ టీచర్లు ఎంత దయనీయంగా బతుకులు వెళ్ళదీశామని తెలిపారు.వారిని నాడు ఆదుకోని నాటి పాలకులు,మాట అటువుంచితే ఇప్పటి పాలకులు టీచర్ల సంక్షేమమ్ గాలికి వదిలి వృత్తిపన్ను కట్టమనడం దుర్మార్గమైనది అని తీవ్రంగా ఖండించారు.ఈ ప్రకటనలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి లచ్చిరామ్ ఉపాధ్యక్షులు బొడ్డు వెంకటరమణ అన్వర్ లతో బాటు మెరుగు శ్రీను రవి నాయక్ వెంకట్రాములు ఏడుకొండలు నవీన్ నాయక్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్తూట్ ఫైనాన్స్‌కి లొడంగి యాదగిరికి సంబంధం లేదు

### సీఐ నాగభూషణరావు

**మిర్యాలగూడ (జనంసాక్షి) :** మిర్యాలగూడలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాలను విడిపిస్తానని మాయ మాటలు చెప్పి తన సొంత అకౌంట్ లో అమౌంట్ వేయించుకొని మోసం చేసి నగదును కాజేసిన నిందితుడు లొడంగి యాదగిరికి, ముత్తూట్ ఫైనాన్స్ కి ఎలాంటి సంబంధం లేదని స్థానిక వన్ టౌన్ సీఐ నాగభూషణరావు తెలియజేశారు. నిందితుడు యాదగిరి ముత్తూట్ ఫిన్ కార్ప్ హౌసింగ్ లోన్స్ విభాగంలో మేనేజరుగా పనిచేయుచున్నాడని, గురువారం స్థానిక డిఎస్పి ఆఫీసులో జరిగిన ప్రెస్ మీట్ లో పొరపాటున ముత్తూట్ ఫైనాన్స్ మేనేజర్ అని తెలియపరచినందున సవరించుకొనగలరని పేర్కొన్నారు. ఈ కేసులో సంబంధం ఉన్న బంగారం కూడా ఐఐఎఫ్ఎల్ సంస్థలో ఉన్నది విడిపిస్తానని మోసం చేసాడని, ఈ విషయం పట్టణ పరిసర ప్రాంత ప్రజలు గమనించగలరని తెలియజేశారు.

# పరిశుభ్రత కార్యక్రమాలను విజయవంతం చేయాలి

**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శుక్రవారం నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పిలుపునిచ్చారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి కార్యాచరణ ప్రణాళికలో భాగంగా మొదటి థీమ్ అయిన పరిశుభ్రత కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ శుక్రవారం సూర్యాపేట మున్సిపాలిటీ నుండి ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం నుండి కల్నల్ సంతోష్ బాబు చౌరస్తా వరకు అధికారులు, ప్రజా ప్రతినిధులు కలిసి పరిశుభ్రత అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నేటి నుంచి మార్చి 15వ తేదీ వరకు కొనసాగనున్న పరిశుభ్రత కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



పరిసరాల పరిశుభ్రతతో పాటు పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్‌పై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అధికారులు తమ తమ కార్యాలయాల్లో ఉన్న పెండింగ్ ఫైల్స్‌ను త్వరితగతిన క్లియర్ చేయాలని ఆదేశించారు. మార్చి నెల ఆర్థిక సంవత్సరానికి చివరి నెల కావడంతో మున్సిపాలిటీల ఆదాయం పెంచేందుకు పన్నుల వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత మాట్లాడుతూ మున్సిపల్ పరిధిలో గల పెండింగ్ ఫైళ్లను, పారిశుధ్య పనులను త్వరితగతిన పరిష్కరించుటకు తగు చర్యలు తీసుకుంటామని అన్నారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో పరిశుభ్రతపై అందరితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీవుల్లా, జిల్లా అధికారులు,స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**నూతనకల్ మార్చి6(జనంసాక్షి)**

మండల పరిధిలోని కేజీబీవీ గుండ్లసింగారం పాఠశాల యందు సీజనల్ వ్యాధుల గురించి డాక్టర్ కే ఆశ్రిత ఎంఓ ఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు వర్షా కాలంలో వర్షాలు పడడం వలన మన ఇంటి పరిసరాలలో నీరు నిల్వ ఉండడం వలన దోమల స్థావరాన్ని ఏర్పాటు చేసుకొని అవి కుట్టడం వలన మలేరియా, డెంగ్యూ,చికెన్ గున్యా వ్యాధి గ్రస్తుల నుండి ఒకరి నుండి మరొకరికి కుట్టి వ్యాప్తి చేస్తాయని, ముఖ్యంగా ఈ వర్ష కాలంలో నీరు కలుషితం కావడం వలన,కలుషితమైన ఆహారం పదార్థాలు , ఈగలు వాలిన ఆహార పదార్థాలు తినడం వలన , టైఫాయిడ్,నీళ్ల విరేచనాలు,బంక విరేచనాలు, కలరా సంభవించే అవకాశం ఉన్నందున వ్యక్తి గత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, నీళ్ళు కాచి వడబోసి త్రాగాలని అవగాహణ నిర్వహించడం జరిగింది. బాలికలకు హెచ్ పివి వ్యాక్సిన్ గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమం లో సిహెచ్ఓ ఎల్ చరణ్,ఎస్ఓ టీ మాధవి, ఏఎన్ఎం పుష్పలత ,జ్యోతి ఆశా కార్యకర్తలు పాఠశాల బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పెన్నులు, నోట్స్ బుక్స్ అందజేత

**నేరేడుచర్ల (జనంసాక్షి)**



మున్సిపాల్టీ పరిధిలో 07 వార్డు కౌన్సిలర్ వాసా జ్యోతి భర్త పోకబత్తినీ శేఖర్ పుట్టిన రోజు సందర్భంగా రామాపురం ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ 01, 02 కేంద్రంలో, శాంతినగర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులతో, జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు, నోట్స్ బుక్స్, పలకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, గ్రామస్తులు పత్తిపాటి రమేష్,సామ సురేష్, పాశం వినయ్,వాసా అశోక్, మధు,ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాధురి, అంగన్వాడీ టీచర్లు చింతమల్ల ప్రీతి,వాసా అన్నమ్మ,తదితరులు పాల్గొన్నారు.



# మెరుగైన సేవల కొరకు 99 రోజుల కార్యాచరణ

**దేవరకొండ,మార్చి 06 (జనంసాక్షి)**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా శుక్రవారం స్థానిక మీనాక్షి సెంటర్ డిండి ఎక్స్ రోడ్ వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ ఆద్వర్యంలో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమము లో తేదీ. 6-03-2026 నుండి 15-03-2026 వరకు పరిసరాల పరిశుభ్రతకు సంబందించి మున్సిపాలిటీ చేపడుతున్న అన్నీ కార్యక్రమాలలో పాల్గొంటానని, మనసా, వాచా, కర్మణా నా వంతుగా మున్సిపాలిటీ యొక్క అభివృధికి కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్, కౌన్సిలర్ బిజిలి అంకులమ్మ, నాయకులు పున్న వెంకటేశ్వర్లు, నజీర్ అహ్మద్, గుండాల అంజయ్య, జానీ, సెవ్యనాయక్, పట్టణ మహిళా అద్యక్షురాలు జాగృతి, సానిటరి ఇన్స్పెక్టర్ సురిగి శంకర్ గౌడ్, అసిస్టెంట్ ఇంజనీర్ ఆర్. రాజు, మేనేజర్ అర్చన, రెవెన్యూ ఆఫీసర్ రాకేష్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సక్కు నాయక్, వార్డు ఆఫీసర్లు, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సానిటరి జవాన్లు, మెప్మా రిసోర్స్ పర్సన్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

**ఎస్సై యుగంధర్**

**వలిగొండ, మార్చ్ 6 (జనంసాక్షి)**

మండలంలోని వేములకొండ గ్రామ పరిధిలోని మూసి వాగు నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లు ను శుక్రవారం పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని, యజమాని పులిపలుపుల శివ, మంతి పల్లి రమేష్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ యుగేందర్ తెలిపారు.

# నాగార్జునసాగర్ ఎడమ కాలువలో బాలుడి మృతదేహం లభ్యం



**హాలియా, మార్చి 6 జనంసాక్షి:** ఈనెల 4వ తేదీన నమోదైన బాలుడు కనిపించకుండా పోయిన ఘటనపై పోలీసులు చేపట్టిన విచారణలో విషాదకర పరిణామం చోటుచేసుకుంది. నాగార్జునసాగర్ ఎడమ కాలువ పరిధిలోని పెద్దదేవులపల్లి జలాశయం వద్ద గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం కన్నకుంట్ల బబ్లు చారి మృతదేహం లభ్యమైంది. అనంతరం మృతదేహాన్ని నాగార్జునసాగర్‌లోని కమల నెహ్రూ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మృతదేహ పరీక్ష నిర్వహించి మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఈ ఘటనకు సంబంధించిన వివరాలపై విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**

చిన్నారులకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాధి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో 44వ వార్డు విద్యానగర్ లో శ్రీ చిన్నారి పిల్లల హాస్పిటల్ ను వారు ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు ఇతర నగరాలకు వెళ్లకుండా సూర్యాపేటలోనే శ్రీ చిన్నారి పిల్లల హాస్పిటల్ ప్రారంభించడం అభినందనీయమని అన్నారు. అందరికీ అందుబాటులో ఉండేలా వైద్య సేవలు అందించాలని అన్నారు. అప్పుడే పుట్టిన పిల్లలకు ఎన్ఐసీయూ, పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అత్యాధునిక చికిత్సలను అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గుణగంటి హేమ సతీష్, నాగుల వాసు, కొండపల్లి దిలిప్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,పట్టణ కాంగ్రెస్ ఓబీసీ సెల్ అధ్యక్షులు రావుల రాంబాబు, డాక్టర్ వినోద్ కుమార్, గుండగాని సురేష్, మెంచు ఉమేష్, జరుపల రమేష్, నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్, నారాయణ ప్రవీణ్ రెడ్డి, నాగేల్లి అరుణ్, బంధు వీరయ్య, బంధు శ్రీధర్,రాజా రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వైష్ణవి స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):** విద్యతో పాటు చిన్నారులను అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సహించాలని ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వైష్ణవి స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. చదువుతోపాటు అన్ని రంగాలలో రాణించినప్పుడే పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదుగుతారన్నారు. తల్లిదండ్రులు పిల్లలు ఇష్టపడే రంగాలను ప్రోత్సహించాలని తెలిపారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైష్ణవి స్కూల్ కరస్పాండెంట్ యాద కిరణ్, ప్రిన్సిపాల్ స్వప్న,కౌన్సిలర్లు కొండపల్లి దిలీప్ రెడ్డి,నామ అరుణ,రాపర్తి శ్రీనివాస్, వివిధ స్కూల్స్ కరస్పాండెంట్లు వెంకటేశ్వర్లు, హరి, శ్రీనివాస్, సతీష్,వనీల్, నాయకులు మద్దెబోయిన శ్రీనివాస్,పోలగాని బాలు గౌడ్, లక్ష్మాది,రాచకొండ శ్రీనివాస్, రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పథంలో మేడారం!

### మంత్రి ఉత్తమ్ సహకారంతో 5 లక్షలతో సిసి రోడ్ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకట్ రెడ్డి



**నేరేడుచర్ల (జనంసాక్షి ):** మేడారం గ్రామంలో రాష్ట్ర భారీ నీటి పారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి, సహకారంతో డిఎంయాప్టి నిధులతో మంజూరైన ఐదు లక్షల రూపాయలతో సిసి రోడ్ పనులను మండల పార్టీ అధ్యక్షులుడమున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంక రెడ్డి, రాష్ట్ర నాయకులు చలసాని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్టా కృష్ణారావు,గ్రామ సర్పంచ్ పారెపల్లి సత్యనారాయణ,నేరేడుచర్ల మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్లూరి సురేష్,ఉప సర్పంచ్ పెద్ది సైదులు,వార్డు సభ్యులు సాయం జానికి రాములు,గొట్టెముక్కుల రామకృష్ణ, ఉడుగుండ్ల నాగమణి సైదులు, సింగల్ విండో డైరెక్టర్ నల్లమల్ల రాకేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి వెంకటేశ్వర్లు,గొట్టే ముక్కుల ముక్కంటి,పల్ల అంజయ్య,సోము వెంకటయ్య, మామిడి నరసయ్య,పెరబోయిన మల్లయ్య,కటికోలా వెంకటేశ్వర్లు, పాతకోట రత్న,మిసాల రాములు, మిసాల సురేష్, మిసాల జానేష్, యాదయ్య,బోడయ్య,మొండి కత్తి వెంకట్, అంజి, దుర్గయ్య,సాయి పవన్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణయ్య మృతి బాధాకరం

- కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు
- బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

**పి.ఏ.పల్లి,మార్చి 06(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి మండలం మేడారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్మిక విభాగం నాయకులు నేర్లపల్లి కృష్ణయ్య మృతి బాధాకరం అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శుక్రవారం మేడారం గ్రామంలో కృష్ణయ్య మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం కృష్ణయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణయ్య మృతి పార్టీకి తీరని లోటు అని ఆయన అన్నారు. కృష్ణయ్య కుటుంబానికి పార్టీ పరంగా అండగా ఉంటానని ఆయన తెలిపారు.కృష్ణయ్య మృతి పట్ల ప్రగాఢ సానుభూతి తెలిపారు.కృష్ణయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు.ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



# ఆర్థిక సహాయం అందజేత

**వలిగొండ, మార్చి 6 (జనంసాక్షి)**
మండలంలోని తోట లక్ష్మి రెండు కిడ్నీలు ఫెయిల్వై అనారోగ్య సమస్యతో బాధపడుతూ ఉండగా విషయం తెలుసుకున్న పద్మశాలి సంఘం వారిఆధ్వర్యంలో 35,000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని శుక్రవారం అందజేశారు.




# మున్సిపాలిటీలో ఘనంగా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక ప్రారంభం

### రోడ్ ను శుభ్రం చేస్తూ.. ప్రజలకు ఆదర్శంగా నిలిచిన పాలక వర్గం

**చండూరు, మార్చి 06 (జనంసాక్షి)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం శుక్రవారం ఉదయం మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న గెస్ట్ హౌస్‌లో ఘనంగా ప్రారంభమైంది. మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్, ప్రజా ప్రతినిధులు మరియు మహిళా సంఘాల సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రగతి ప్రణాళికపై ప్రతిజ్ఞ చేశారు.మార్చి 06 నుండి మార్చి 15 వరకు పట్టణంలోని అన్ని వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు, పెండింగ్‌లో ఉన్న ఫైళ్ల క్లియరెన్స్ చేపట్టనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం వివరించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ.. పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల నివారణే లక్ష్యం గా అన్ని వార్డుల్లో ఫాగింగ్ చేయించాలని, అలాగే బ్లీచింగ్ పౌడర్ చల్లించి పరిసరాలను శుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు.మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు కూడా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుని ఈ ప్రగతి ప్రణాళికను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కోడి శ్రీనివాసులు, వైస్ చైర్‌పర్సన్ భూతరాజు దశరథ, కమిషనర్ ఎల్. మల్లేశం, కౌన్సిల్ సభ్యులు తేలుకుంట్ల రాజకుమారి, బుషిపాక వాసు, సామ సుజాత యాది రెడ్డి, జెల్ల ధనమ్మ శీను, కోన్రెడ్డి మధు, కోడి సుష్మ వెంకన్న, కలిమికొండ పారిజాత జనార్ధన్ , కటకం రమేష్,మున్సిపల్ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు, పట్టణ ప్రజలు పాల్గొనడం జరిగింది.

# 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం



**నేరేడుచర్ల(జనంసాక్షి) :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 99 రోజుల కార్యాచరణ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కొణతం వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో పురపాలక సంఘం కార్యాలయం నుంచి మెయిన్ రోడ్డు జంక్షన్ వరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ అవగాహన ర్యాలీ నిర్వహించి ,ప్రజా ప్రతినిధులు, ఉద్యోగస్తులు, ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ చెన్న బోయిన నాగరాజు, 05 వార్డు కౌన్సిలర్ నన్నే పంగ శ్రీను,07 వార్డు కౌన్సిలర్ వాసా జ్యోతి, 09 వార్డు కౌన్సిలర్ ఇంజమురి శ్రీకాంత్,10 వార్డు కౌన్సిలర్ ఇంజమురి వెంకటమ్మ,11 వార్డు కౌన్సిలర్ షేక్ షాహిన్,13 వార్డు కౌన్సిలర్ బొలిశెట్టి లక్ష్మయ్య,14 వార్డు కౌన్సిలర్ ఆర్రూరి విజయ లక్ష్మి, మార్కెట్ వైస్ చైర్మన్ తాళ్ళ సురేష్ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ బచ్చలకూరి ప్రకాష్,కార్యాలయ సిబ్బంది,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిశుభ్రత కార్యక్రమం



**వలిగొండ,మార్చి 6(జనం సాక్షి)**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యొక్క పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించి, ప్రారంభించిన ప్రతిష్టాత్మక కార్యక్రమం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక – 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాలు ఏడు దశలలో జరగనున్నాయి అందులో భాగంగా శుక్రవారం మండల ప్రజా పరిషత్తు కార్యాలయంలో పరిసరాలు, పర్యావరణ పరిశుభ్రత , ఫైల్స్ క్లియరెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పంచాయతి అధికారి వై. ప్రేమలత , సీనియర్ సహాయకులు కె. రాధాకుమార్ , జూనియర్ సహాయకులు యం. డి. సమీఉద్దీన్ , గ్రామపంచాయతీ కార్యదర్శులు, ఆఫీసు సబార్డినేట్లు , గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామ సర్పంచ్ అరూరి నరేష్ ఆధ్వర్యంలో శ్రమదానం

**మాడుగులపల్లి, మార్చి 6 జనంసాక్షి:**



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం మాడుగులపల్లి గ్రామంలో ఉత్సాహంగా ప్రారంభ మైంది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ అరూరి నరేష్ అధ్యక్షత నిర్వహించారు. క్షేత్రస్థాయిలోకార్యక్రమం ప్రారంభంలో భాగంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం పాలకవర్గ సభ్యులు, సిబ్బందితో కలిసి సర్పంచ్ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయంగా శ్రమదానం చేస్తూ గ్రామపంచాయతీ భవన పరిసరాలను, చుట్టుపక్కల ప్రాంతాలను శుభ్రం చేశారు. ప్రజల్లో పారిశుధ్యంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ అరూరి నరేష్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ 99 రోజుల యాక్షన్ ప్లాన్ అత్యంత కీలకమని పేర్కొన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడైన లబ్ధిదారునికి చేరేలా చూడటం. గ్రామంలో మౌలిక సదుపాయాల నీరు, రోడ్లు, విద్యుత్ కొరత లేకుండా చేయడం. పారిశుధ్య నిర్వహణ ద్వారా వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవడం.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉప సర్పంచ్ మల్లేపల్లి వెంకన్న, వార్డు మెంబర్లు రవీందర్, పంచాయతీ కార్యదర్శి కాసిం, వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వేణుగోపాల స్వామి రథోత్సవం

**కనగల్లు, మార్చి 6 (జనంసాక్షి)**



కనగల్లు గ్రామ కేంద్రంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి జాతర ఉత్సవాలలో భాగంగా శుక్రవారం రథంపై దేవతామూర్తులను ఆశీనులను చేసి గ్రామ పురవీధుల గుండా రథాన్ని భక్తులు ఉత్సాహంగా లాగారు. రథం కొనసాగుతున్న సందర్భంలో మహిళలు, వృద్ధులు, చిన్నారులు కార్యక్రమంలో పాల్గొని కొబ్బరికాయలు కొట్టి తమ మొక్కలను తీర్చుకున్నారు. జాతర సందర్భంగా కనగల్లు గ్రామ వాసి మట్టపల్లి వెంకటేశం ఆధ్వర్యంలో వరంగల్ కళాబృందం చే కంస మర్దన సింధు యక్షగానాన్ని వివిధ పాత్రల రూపంలో ప్రదర్శించగా గ్రామ పెద్దలు, వృద్ధులు పురాణ గాథలు విని ఆనందపడ్డారు. వెంకటేశమును కౌస భూపాలుడి పాత్రలో చూసి గ్రామస్తులు అభినందించారు.

### ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ. 5 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ వంగల సుజాత జ్ఞానేశ్వర్ రెడ్డి

**నేరేడుచర్ల (జనంసాక్షి) :**



గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ వంతు కృషి చేస్తానని బోడలదిన్నె సర్పంచ్ వంగల సుజాత జ్ఞానేశ్వర్ రెడ్డి అన్నారు. శుక్రవారం నేరేడుచర్ల మండలంలోని బోడలదిన్నె గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరైన రూ. 5 లక్షల నిధులతో సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ ప్రజలు తనను గ్రామ అభివృద్ధి కోసం ప్రజలు ఎన్నుకున్నారని వారి నమ్మకాన్ని నిలబెట్టి ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ వంగాల మట్టారెడ్డి పంచాయతీ కార్యదర్శి కోన పద్మ వార్డు సభ్యులు గోలి రాములు, ముంత సైదులు, వంగల జ్ఞానేశ్వర్ రెడ్డి, మాతంగి రామకృష్ణ, కొత్తపల్లి జానీ ,కత్తి విగ్నేశ్వర్ రెడ్డి, కొత్తపల్లి సీమోను, కొత్తపల్లి రాములు, కొత్తపల్లి సైదులు, పాల్గొన్నారు.

### మాజీ జడ్పీ చైర్మన్ గోనెల విజయలక్ష్మి పార్థివ దేహానికి

# కాంగ్రెస్ నాయకుల నివాళి



**ఖమ్మం, మార్చి 6 (జనంసాక్షి):**
ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ గోనెల విజయలక్ష్మి (79) మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గురువారం గుండెపోటుతో ఆమె కన్నుమూయడంతో టేకులపల్లి మండలం ముత్యాలపాడు గ్రామంలోని ఆమె స్వగృహానికి కాంగ్రెస్ నాయకులు చేరుకుని పార్థివ దేహానికి పూలమాలలు సమర్పించి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మున్నూరు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శెట్టి రంగారావు మాట్లాడుతూ గోనెల విజయలక్ష్మి మరణం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు తీరని లోటని పేర్కొన్నారు. సుదీర్ఘకాలం ప్రజా జీవితంలో నిస్వార్థంగా సేవలందిస్తూ పేద ప్రజలకు అండగా నిలిచారని కొని యాడారు. ఆమె సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు.అలాగే మాజీ జెడ్పిటిసి, రాష్ట్ర మున్నూరు కాపు వైస్ ప్రెసిడెంట్ పసుపులేటి దేవేందర్, ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షుడు మదూరి పూర్ణచంద్రరావు, జిల్లా మహిళా నాయకు రాలు పసుపులేటి లక్ష్మి తదితరులు పాల్గొని విజయలక్ష్మి పార్థివ దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

# మొక్కజొన్న రైతుల కమిటీ ధర్నా

### మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్





**చింతకాని, మార్చి 6 (జనంసాక్షి):**
మొక్కజొన్న సాగు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చింతకాని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట మొక్కజొన్న రైతుల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా నిర్వహించారు. రైతులు మాట్లాడుతూ మార్చి 15 లోపల ప్రతి గ్రామంలో మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే లైసెన్స్ లేకుండా గ్రామాల్లో వ్యాపారం పేరుతో రైతుల దగ్గర పంట కొనుగోలు చేసి నగదు ఇవ్వకుండా మోసం చేస్తున్న దళారులను కట్టడి చేయాలని కోరారు. రైతులు పండించిన మొత్తం పంటను ఎలాంటి పరిమితులు విధించకుండా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.ధర్నా అనంతరం రైతులు తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు తెలియజేసిన సమస్యలు, డిమాండ్లను గౌరవ జిల్లా కలెక్టర్‌కు పంపిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు కోలేటి నాగేశ్వరావు, మొక్కజొన్న రైతు కమిటీ అధ్యక్షుడు కూచిపూడి విజయ్ కుమార్, రైతు సంఘ ఉపాధ్యక్షుడు పోలూరి మోహన్‌రావు, కార్యదర్శి నాగయ్య నాం˘పోగు, సహాయ కార్యదర్శి ప్రసాద్, కోశాధి. కారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. అలాగే వివిధ గ్రామాల నుంచి వచ్చిన కమిటీ సభ్యులు బూర వెంకట్రావు, పోలూరి ప్రభాకర్, ఖాజామియా, బాబు, మహేష్, వాసు, వెంకటేశ్వర్లు, రామయ్య, గోవిందు, రామారావు, నరసింహారావు, నాగేశ్వరావు, నాగ శ్రీనివాస్, కోటయ్య, వెంకటరావు, వీరబాబు, రాంబాబు, కోటేష్ తదితర రైతులు పాల్గొన్నారు.

# తిరుపతమ్మ అమ్మవారి 23వ వార్షికోత్సవ తిరణాల జాతర మహోత్సవ కార్యక్రమం

**చింతలపాలెం(జనంసాక్షి)**




సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండలం, దొండపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ తిరుపతమ్మ అమ్మవారి 23వ వార్షికోత్సవ తిరణాల కళ్యాణ మహోత్సవ సందర్భంగా 04-03-2026 బుధవారం నుండి 08-03-26 ఆదివారం వరకు జాతర మహోత్సవ కార్యక్రమాలు జరుగును,ఈ కార్యక్రమా లలో భాగంగా 05-03-2026 ఉదయం 9:45 కు శాంతి హోమం ఉదయం 11:05 నిమిషాలకు గుడిబండ నుండి తూమాటి మరియు హుజూర్నగర్ నుండి దొంతిరెడ్డి వాళ్లు పుట్టింటి పసుపు కుంకుమ శ్రీ తిరుపతమ్మ అమ్మ వారికి సమర్పించారు మరియు ప్రతిరోజు మధ్యాహ్నం రాత్రి అన్నదాన కార్యక్రమం జరుగుతుంది,ఈ జాతరలో ప్రత్యేక ఆకర్షణగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల ఒంగోలు జాతి కోడెల బాల ప్రదర్శన జరుగుతుంది ఈ కార్యక్రమా న్ని వీక్షించడానికి చుట్టుపక్కల రాష్ట్రాల వాళ్లు బాగా వస్తారు ,గురువారం సాయంత్రం మూడు గంటలకు రెండు పండ్ల విభాగం ఒంగోలు జాతి కోడెల బల ప్రదర్శన స్థలదాత కలగొట్ల వెంకట రెడ్డి ప్రారంభించడం జరిగింది మరియు మహిళలకు రింగ్ బాల్ పోటీలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ గున్నం రమాదేవి నాగిరెడ్డి,స్థలదాత కలగొట్ల రాంరెడ్డి చంద్రమ్మ, చింతలపాలెం సబ్ ఇన్స్పెక్టర్ యన్.సందీప్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చెన్నకేశి వెంకయ్య,తిరుపతమ్మ దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ కలగొట్ల కోటిరెడ్డి (పిఏసిఎస్ చైర్మన్)మరియు ఉపసర్పంచ్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి,కమిటీ సభ్యులు చెన్నకేశ వెంకయ్య చిలకల నాగార్జున రెడ్డి ఆవులూరి శ్రీనివాసరెడ్డి మధిర శంకర్ రెడ్డి ఎర్రపాటి సీతారామయ్య గోపిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి చెన్నెబోయిన వీర్రాజు సాలె శివ మారుడి తిమ్మారెడ్డి కొండ శ్రీనివాసరెడ్డి కలగొట్ల వెంకటరెడ్డి కలగొట్ల చిన్న వెంకటరెడ్డి కలగోట్ల జగన్నాథరెడ్డి పత్తిపాటి విజయ్ వేల్పుల హనుమారెడ్డి నరాల వెంకటరెడ్డి గుజ్జుల ఎర్ర రెడ్డి కలగొట్ల రాంరెడ్డి ఐతరాజు నారాయణ పల్లె సాయిబాబా పంట నారపరెడ్డి,వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు,భక్తులు, మహిళా సోదరీమణులు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అలరించిన ఎర్రగుంట ఉన్నత పాఠశాల 62 వ వార్షికోత్సవం

### ○పూర్వ విద్యార్థులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

### ○మండల విద్యా శాఖాధికారి వుండేది ఆనంద కుమార్




**అన్నపురెడ్డిపల్లి మార్చి 6 (జనంసాక్షి)**
అన్నపురెడ్డిపల్లి మండలం ఎర్రగుంట ఉన్నత పాఠశాల నందు 62 వ వార్షికోత్సవం ను అంగరంగ వైభవం గా నిర్వహించారు. పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు గుత్తెన శంకర్ మహదేవన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవం నకు ముఖ్య అతిథి గా మండల విద్యాశాఖ అధికారి ఉండేటి ఆనంద కుమార్ పాల్గొని, పూర్వ విద్యార్థులను ఆదర్శం గా తీసుకుని , చదువులో ఉన్నత శిఖరాలను అధిరోహించి, పుట్టిన ఊరికి,చదివిన పాఠశాలకు ప్రయోజనకారులుగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు బోయినపల్లి కవిత, కె లక్ష్మి,సి హెచ్ సునీతలను, వేముల రామారావు లను సన్మానించారు. క్రీడ,సాంస్కృతిక పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందచేసారు. విద్యా విషయక అంశాలలో ఉన్నత శ్రేణిలో నిలిచిన వారికి మొత్తం 20,000 రూపాయల నగదు బహుమతులు అందచేసారు. ఈ కార్యక్రమం లో పెద్దిరెడ్డి గూడెం సర్పంచ్ సున్నం నాగభూషణం, ఉప సర్పంచ్ వేముల నరేష్, పుర ప్రముఖులు వేముల రమణ, గఫర్, పాఠశాల సంక్షేమానిది చైర్మన్ మోహన్ రావు ఉపాధ్యాయులు సునంద రెడ్డి,శాంత కుమారి, రాజ్యలక్ష్మి, బాబూరావు,బి వి,ప్రమీల రాణి, సుశీల, బాలు, పద్మ, మోతిలాల్, జయరాం, ప్రసాద్,మీరా సాహెబ్, శ్రీనివాసరావు, విద్యార్థుల తల్లితండ్రులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహణను విజయవంతం చేయాలి

**కల్లూరు మార్చి 06(జనంసాక్షి)**
ప్రజలకు మేలైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను అన్ని శాఖల అధికారులు సమన్వయం తో వ్యవహరిస్తూ విజయవంతం చేయాలని ఎంపీడీవో చంద్రశేఖర్ తాసిల్దార్ పులి సాంబశివుడు అన్ని శాఖల అధికారులకు సిబ్బందినీ కోరారు.శుక్రవారం కల్లూరు లో నీ రైతు వేదికలో ఎంపీడీవో అధ్యక్షతన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణ నిర్వహణపై అవగాహన సదస్సు నిర్వహించారు . క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, 99 రోజులలో రోజువారీగా చేపట్టే కార్యక్రమాల షెడ్యూల్ వివరించారు.
. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రైతుకూ భూసార పరీక్షలు, పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, అగ్రికల్చరల్ ఏవో రూప, వివిధ శాఖల అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.






## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక నిర్వహణపై ర్యాలీ కార్యాచరణ ప్రణాళికపై ప్రతిజ్ఞ

కల్లూరు మార్చి 06(జనం సాక్షి)
ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ మోహన్ నాయక్ ఆధ్వర్యంలో మున్సిపల్ కౌన్సిలర్ లు సిబ్బంది అధికారులు 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక నిర్వహణపై స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం నుండి పట్టణ సెంటర్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పకడ్బందీగా విజయవంతంగా పూర్తి చేస్తామని సెంటర్లోని అంబేద్కర్ విగ్రహా వద్ద ప్రతిజ్ఞ చేశారు. 99 రోజుల ప్రణాళిక ప్రజల సంక్షేమం, మౌలిక సదుపాయాల కల్పన, అభివృద్ధి, శుభ్రతా కార్యక్రమాలు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలు, పార్కులు, వాటర్ సప్లై వంటి కీలక అంశాలపై దృష్టి సారిస్తుందని చైర్మన్ మోహన్ నాయక్ తెలిపారు. "ప్రజల పాలన అంటే ప్రతి ఒక్కరి ఇంటి ముందు మార్పు తీసుకురావడం. ఈ 99 రోజుల్లో మా ప్రణాళికను 100% పూర్తి చేసి, మున్సిపాలిటీనీ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తామని తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏం. రామ దుర్గారెడ్డి, ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, మున్సిపాలిటీ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి, మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ



**ఖమ్మం, మార్చి 6 (జనంసాక్షి):** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మార్చి 8న ఖమ్మం నగరంలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న వేడుకలకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శుక్రవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారత దిశగా టీఎన్జీవోస్ మహిళా విభాగం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. జిల్లాలోని మహిళా ఉద్యోగులను ఒకే వేదికపైకి తీసుకువచ్చి వారి సమస్యలపై చర్చించడంతో పాటు విధుల్లో ఎదురయ్యే ఒత్తిడిని తగ్గించేందుకు సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు నిర్వహించడం సంతోషకరమని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. మార్చి 8న ఉదయం 10 గంటలకు టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో జరగనున్న ఈ వేడుకల్లో మహిళా ఉద్యోగుల నైపుణ్యాలను ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి జైపాల్, జిల్లా ట్రెజరర్ వల్లపు వెంకన్న, హెచ్‌డబ్ల్యూఓ ఫోరం అధ్యక్షుడు రుక్మారావు, శంకర్, లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షురాలు లలితకుమారి, జాయింట్ సెక్రటరీ రాధికా రెడ్డి, కార్యవర్గ సభ్యురాలు విజయ, మహిళా విభాగం చైర్పర్సన్ మృదుల, కన్వీనర్ సుబ్బమ్మ, కోమలి, లక్ష్మి, అశ్విని, లీలాకుమారి, సునీత తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకలకు జిల్లాలోని మహిళా ఉద్యోగులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని టీఎన్జీవోస్ మహిళా విభాగం జిల్లా కమిటీ కోరింది.



## మున్సిపల్ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు కుటుంబ సభ్యులకు మాజీ ఎంపీ నామ పరామర్శ

**రాములమ్మ అంతిమ యాత్రలో పాల్గొన్న మాజీ ఎంపీ నామ, లింగాల కమల్ రాజు**

**మధిర, మార్చి 06 (జనంసాక్షి):** మధిర మున్సిపాలిటీ 19వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ యన్నంశెట్టి అప్పారావు మాతృమూర్తి యన్నంశెట్టి రాములమ్మ గురువారం సాయంత్రం కన్నుమూసిన విషయం విదితమే. ఈ సందర్భంగా శుక్రవారం మధిర పట్టణంలోని వారి నివాసం నుంచి స్మశానవాటిక వరకు జరిగిన అంతిమయాత్రలో బీఆర్ఎస్ మాజీ లోక్‌సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు, జెడ్పీ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ మధిర అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి లింగాల కమల్ రాజు తో పాటు కలిసి ఆయన పాల్గొన్నారు అనంతరం అక్కడ ఆమె పార్థివదేహానికి మాజీ ఎంపీ నామ పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం యన్నంశెట్టి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి మాతృమూర్తి మృతి పట్ల నామ తన ప్రగాఢ సంతాపం, సానుభూతిని తెలియజేశారు.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక ప్రారంభం..

○మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రజాపాలన నిర్వహణ..

○99 రోజులు ఐదు దశల్లో ప్రణాళిక బద్ధంగా పనులు చేపట్టాలి





**మణుగూరు మార్చి 06 (జనంసాక్షి):** గ్రామ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికఅనే అంశంపై 99 రోజుల కార్యచరణ ప్రణాళిక పై సమితి సింగారం గ్రామపంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ మాధవరావు ఉపసర్పంచ్ సురేష్ ఆధ్వర్యంలో ఇంచార్జ్ ఎంపీడీవో పి వెంకటేశ్వర్లు సమావేశం నిర్వహించారు. శుక్రవారం మణుగూరు మండలం సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలోని మొదటిరోజు మొక్కలు నాటి ప్రజా పాలన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఈ ప్రజా పాలన కార్యక్రమం మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించాలన్నారు. ఐదు దశల్లో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, విద్య వైద్య సేవా వివిధ శాఖల రికార్డుల నిర్వహణపై గ్రామ నియోజకవర్గ జిల్లా స్థాయిలో స్పెషల్ డ్రైవ్ చేయనున్నారు. ఈ 99 రోజులు గ్రామ పంచయతీలో ఉన్న పారిశుద్ధ్య మురికి కాలువలు తాగునీరు తదితర అంశాలపై ప్రణాళికను సమర్ధవంతంగా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా పంచాయతీలో పరిపాలన రికార్డుల నిర్వహణ, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలను ఈ ప్రణాళికలో పరిష్కరించుకోవాలి బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారం పేరుకుపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు చేశారు. మొదటి దశలో పది రోజులు అధికారులు అందు బాటులో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సమితి సింగారం పంచాయతీ సర్పంచ్ కలబోయిన మాధవరావు ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పంచాయతీ కార్యదర్శి శ్రీకాంత్ వార్డు మెంబర్లు మానస కృష్ణ వేణి , పారిశుద్ధ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కౌన్సిలర్ దండి రంగారావును కలిసిన ఏఐటియుసి సభ్యులు



**ఖమ్మం రూరల్, మార్చి 6 (జనంసాక్షి):** ఎదులాపురం మున్సిపాలిటీ 28వ వార్డు కౌన్సిలర్ దండి రంగారావును ఆయన నివాసంలో ఏఐటియుసి సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలను అందజేసి సాలువతో సత్కరించారు. మున్సిపాలిటీలో కార్మికుల సమస్యలపై గలమెత్తి పరిష్కారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సభ్యులు నరేందర్ రెడ్డి, సునీత, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# సామాజిక సేవలో ముందున్న ప్రియదర్శిని కళాశాల

**జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలగం నగర్ విద్యార్థులకు పరీక్షా కిట్ల పంపిణీ**




**ఖమ్మం రూరల్, మార్చి 6 (జనంసాక్షి):** స్థానిక నాయుడుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జలగంనగర్ లో ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షా కిట్లను పంపిణీ చేశారు. రాబోయే పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు సులభంగా పరీక్షలు రాయడానికి అవసరమైన పెన్నులు, పెన్సిళ్లు, జామెంట్రీ బాక్సులు, పరీక్షా ప్యాడ్స్ తదితర సామగ్రితో కూడిన పరీక్షా కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని విద్యాసంస్థల చైర్మన్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ సమాజ సేవలో భాగంగా విద్యార్థులకు సహాయం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు కూడా మంచి అవకాశాలను పొందాలని, పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యకు అవసరమైన ప్రాథమిక సామగ్రిని అందించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ద్వారా ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని కల్పించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.శాంసన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి గోపాల్, అకాడమిక్ డైరెక్టర్ శ్రీ అట్లూరి వెంకటరమణ, అధ్యాపకులు పదవ తరగతి విద్యార్థులు మరియు ప్రియదర్శిని కళాశాలకు చెందిన వివిధ విభాగాల అధిపతులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శివరామకృష్ణ పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం చొరవతో మధిరలో రూపుమార్చుకోనున్న విద్యుత్ వ్యవస్థ

○ అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ పనులు ప్రారంభించిన చైర్పర్సన్



**మధిర, మార్చి 06 (జనంసాక్షి):** పట్టణంలో అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు పనులను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత ప్రారంభించారు. పట్టణంలోని డిప్యూటీ సీఎం క్యాంప్ కార్యాలయం ప్రాంతంలో లాంఛనంగా ఎన్పీడీసీఎల్ డి ఈ బండి శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులకు మున్సిపల్ వార్డు కౌన్సిలర్లు నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ సుజాత మాట్లాడుతూ మధిర పట్టణం ను మోడల్ నియోజకవర్గ కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో వివిధ అభివృద్ధి పనులకు గాను కోట్లాది రూపాయలు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబుల్ ఏర్పాటు ద్వారా పట్టణం మెట్రో సిటీలతో సమానంగా అభివృద్ధి పథంలో అడుగులు వేయనున్నదని తెలిపారు. ప్రస్తుతం ప్రారంభం కానున్న ఈ పనులు త్వరితగతి న నాణ్యత ప్రమాణాలతో పూర్తయ్యే విధంగా అధికారులు నిర్వహించాలని ఆమె కోరారు. అనంతరం డి ఈ బండి శ్రీనివాస్ మాట్లాడుతూ రూ.28.14 కోట్లతో చేపడు తున్న ఈ పనులు పట్టణములో ప్రమాదాలు లేని విద్యుత్ సరఫరా కు మార్గం సుగమం కానున్నదని అన్నారు. కేబుల్ లైన్ నిర్మాణాలు పూర్తయితే అవంతరాలు లేని విద్యుత్ అందించడం జరుగుతుందని అన్నారు. పనులను చేపడుతున్న క్రమంలో విద్యుత్ శాఖతోపాటు మున్సిపల్ శాఖ,టెలికాం, తాగునీటి సరఫరా, ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని కేబుల్ నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కోన రవికుమార్ కౌన్సిలర్లు బోడెపూడి రేవతి, నాగార్జున తో పాటు కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్ మిర్యాల రమణ గుప్తా నాయకులు రంగా హనుమంతరావు పాటిబండ్ల సత్యంబాబు కర్నాటి రామారావు మాగం ప్రసాద్ రంగా శ్రీనివాస్ దోర్నాల సునీల్ ఎర్రమదాసు ప్రభాకర్ తలుపుల వెంకటేశ్వర్లు డేవిడ్ బోడెపూడి గోపి సామినేని రామనాథం బుల్లెద్దు రాజేంద్ర అద్దంకి రవికుమార్ సాలిక సురేష్ తదితరులు పాల్గొన్నారు.

